కామ్రేడ్ ధర్మభిక్షంకు నివాళి



పవన్‌గిరి కాలనీలో నివాళులర్పిస్తున్న సీపీఐ నేతలు

మన్సూరాబాద్: తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధుడు కామ్రేడ్ బొమ్మగాని ధర్మభిక్షం 102వ జయంతిని సీపీఐ హయత్ నగర్ మండల కార్యదర్శి సామిడి శేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో హయత్ నగర్‌లోని పార్టీ కార్యాలయంలో గురువారం నిర్వహించారు. పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఆందోజు రవీంద్రచారి ముఖ్యఅతిథిగా హాజరై ధర్మభిక్షం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు సోమన్న, శ్రీదేవి, సరిత, సౌజన్య, అరుణ, సుజాత, అనిత, ఉమారాణి, వెంకట్, నాగరాజు, సురేందర్ పాల్గొన్నారు.

ఎల్‌బీనగర్ మూడు సర్కిళ్ల డీసీల బదిలీ

- బాధ్యతలు తీసుకున్న కొత్త డీసీలు





బాధ్యతలు తీసుకున్న డీసీలు సుజాత (సరూర్‌నగర్), తిప్పర్తి యాదయ్య (హయత్‌నగర్), జకియా సుల్తానా (ఎల్‌బీనగర్)

ఎల్‌బీనగర్: ఎల్‌బీనగర్ జోనల్ పరిధిలోని హయత్‌నగర్, సరూర్ నగర్, ఎల్‌బీనగర్ సర్కిల్ డీసీలు రవీందర్‌కుమార్, అరుణకుమారి, దశరథలు బుధవారం రాత్రి బదిలీ అయ్యారు. వీరిని జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో రిపోర్ట్ చేయాల్సింది ప్రభుత్వం కోరింది. వీరి స్థానంలో ఎల్‌బీనగర్ సర్కిల్ డీసీగా జకియా సుల్తానా, హయత్‌నగర్ సర్కిల్ డీసీగా తిప్పర్తి యాదయ్య, సరూర్‌నగర్ డీసీగా సుజాత గురువారం బాధ్యతలు తీసుకున్నారు. జకియా సుల్తానా ఇంతకు ముందు పంచాయతీరాజ్‌లో డిప్యూటీ సీఈఓగా పని చేసి డిప్యూటేషన్‌పై జీహెచ్ఎంసీకి వచ్చారు.

అనాథ విద్యార్థి గృహం అధ్యక్షుడికి సత్కారం



మార్గం రమేష్‌ను సత్కరిస్తున్న విద్యారెడ్డి

చైతన్యపురి: దిల్‌సుఖ్‌నగర్‌లోని జి.పుల్లారెడ్డి మెమోరియల్ పాఠశాల 10వ తరగతి విద్యార్థుల ఫేర్‌వెల్ పార్టీ గురువారం జరిగింది. ముఖ్యఅతిథిగా ఎల్‌బీనగర్‌లోని అనాథ విద్యార్థి గృహం అధ్యక్షుడు మార్గం రమేష్ హాజరయ్యారు. పాఠశాల డైరెక్టర్ దివంగత పుల్లారెడ్డి మనుమరాలు జి.విద్యారెడ్డి ఆయనకు జ్ఞాపిక అందజేసి సన్మానించారు. 10వ తరగతిలో 9వ గ్రేడ్ సాధించిన గృహం విద్యార్థులకు తమ కళాశాలలో ఇంటర్ విద్యను ఉచితంగా అందిస్తామని ప్రకటించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జయశ్రీ అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

న్యాయం చేయండి

- కేఎల్లార్‌కు భూ బాధితులు వినతి



కేఎల్లార్‌తో బడంగ్‌పేట్ భూ బాధితులు

బడంగ్‌పేట్: బడంగ్‌పేట్‌లోని దావుత్‌ఖాన్‌గూడకు చెందిన దళిత భూ బాధితులు గురువారం మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం ఇన్‌చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డిని కలిశారు. గత ఎనిమిది నెలల నుంచి భూమిని కేటాయించాలని ధర్నా చేస్తున్నామని గుర్తు చేశారు. ప్రస్తుత ఎమ్మెల్యే సబితారెడ్డి దృష్టికి అనేక సార్లు సమస్యను తీసుకెళ్లినా కొంతమంది స్వార్థపరుల మాటలు నమ్మి మాకు న్యాయం చేయలేదని కేఎల్లార్‌తో చెప్పుకొచ్చారు. బడంగ్‌పేట్‌కు చెందిన మూడు వందల చిత్రం కుటుంబాలు ఉన్నాయని వారికి న్యాయం చేయాలని కోరారు. దళితుల గోస విన్న కేఎల్లార్ తప్పకుండా న్యాయం చేస్తానని భరోసానిచ్చారు.

జల్‌పల్లి కమిషనర్‌కు వీడ్కోలు



కమిషనర్ వసంతను సన్మానిస్తున్న కార్యాలయ సిబ్బంది

పహాడీషరీఫ్: బదిలీపై వెళుతున్న జల్‌పల్లి మున్సిపాలిటీ కమిషనర్ ఎన్.వసంతకు కార్యాలయ సిబ్బంది గురువారం వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా ఆమెకు డీఈ వెంకన్న ఆధ్వర్యంలోని సిబ్బంది శాలువా కప్పి సన్మానించారు. 16 నెలల పాటు తమను అన్ని విధాల కమిషనర్ వెన్నుతట్టి ప్రోత్సహించారని గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ నవీన్‌తో పాటు శ్రీనివాస్, సుదర్శన్, శ్రీను, బాలమణి తదితరులు పాల్గొన్నారు.

బడంగ్‌పేట కమిషనర్ బాధ్యతల స్వీకరణ



జి.రఘు

బడంగ్‌పేట్: బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ నూతన కమిషనర్‌గా జి.రఘు గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు కమిషనర్‌గా విధులు నిర్వహించిన బి.సుమన్‌రావు నూతన కమిషనర్ రఘుకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పాలక మండలి, అధికారులు పాత కమిషనర్ సుమన్‌రావుకు ఘనంగా వీడ్కోలు పలికారు. మేయర్ పారిజాత, డిప్యూటీ మేయర్ ఇబ్రాం శేఖర్,మేనేజర్ నగేష్,ఆర్వో చంద్రశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఆకతాయికి జైలు శిక్ష

అబిడ్స్: ఈవ్‌టీజర్‌కు న్యాయస్థానం జైలు శిక్ష విధించింది. అబిడ్స్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఈవ్‌టీజింగ్ చేస్తున్న యోగేశ్‌ను అరెస్టు చేసి కోర్టులో హాజరుపరచగా రెండు రోజుల జైలు శిక్ష విధిస్తూ 3వ స్పెషల్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ గురువారం తీర్పు ఇచ్చినట్లు సీఐ నర్సింహరాజు తెలిపారు. ఎవరైనా ఈవ్‌టీజింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా నర్సింహరాజు హెచ్చరించారు.

నామ్‌కే వాస్తేగా వెల్‌నెస్ సెంటర్

- వైద్యులు, మందుల కొరత
- మూలనపడ్డ ఎక్స్‌రే, అల్ట్రాసౌండ్ మిషన్లు
- ఉద్యోగులు, జర్నలిస్టులకు అందని వైద్యం
- ఇదీ వనస్థలిపురంలోని వెల్‌నెస్ సెంటర్ పరిస్థితి



వనస్థలిపురం ఏరియా ఆసుపత్రిలోని ఈజేహెచ్‌ఎస్ వెల్‌నెస్ సెంటర్

వనస్థలిపురం: ప్రభుత్వ ఉద్యోగులు, జర్నలిస్టులకు వైద్య సౌకర్యం కల్పించేందుకు ఏర్పాటు చేసిన వెల్‌నెస్ సెంటర్లు నిర్వహణ లోపంతో నామ్‌కే వాస్తేగా మారాయి. వెల్‌నెస్ సెంటర్లలో సరిపడా డాక్టర్లు, సిబ్బంది, మందులు లేకపోవడంతో ఆసుపత్రికి వచ్చే ఉద్యోగులు, పెన్షనర్లు, జర్నలిస్టులు అవస్థలు పడుతున్నారు. దూర ప్రాంతాల నుంచి వచ్చే రోగులు సకాలంలో వైద్యం అందక, అవసరమైన మందులు దొరకగా ఇబ్బందులు పడుతున్నారు.

- రాష్ట్ర ప్రభుత్వం వైద్య, ఆరోగ్య శాఖల ఆధ్వర్యంలో ఉద్యోగులు, పెన్షనర్లు, పాత్రికేయుల ఆరోగ్య పథకంలో భాగంగా రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో ఈజెహెచ్‌ఎస్ వెల్‌నెస్ సెంటర్లను ఏర్పాటు చేసింది.
- ప్రతి చిన్న ఆరోగ్య సమస్యకు ఉద్యోగులు, జర్నలిస్టులు కార్పొరేట్ ఆసుపత్రులకు వెళ్లకుండా వారికి సమీపంలోనే అన్ని రకాల స్పెషలిస్ట్ డాక్టర్లు, అధునాతన సౌకర్యాలతో వెల్‌నెస్ సెంటర్లను నెలకొల్పారు.
- అందులో భాగంగా వనస్థలిపురం ఏరియా ఆసుపత్రిలో ఒక వెల్‌నెస్ సెంటర్‌ను ఏర్పాటు చేశారు. నిత్యం వివిధ ప్రాంతాల నుంచి 300 మంది వరకు వచ్చి వివిధ ఆరోగ్య సమస్యలకు చికిత్స పొందేవారు.
- అయితే, ఇప్పుడు ఇక్కడ వైద్యుల కొరత కారణంగా చాలా సమయం వేచి చూడాల్సి వస్తోంది. డాక్టర్లు నాలుగైదు రకాల మందులు రాస్తే అందులో రెండు బయట కొనాల్సి వస్తోంది.

వ్యాధి నిర్ధారణ పరీక్షలు బయటే...

- వ్యాధుల నిర్ధారణ పరీక్షల కోసం అవసరమయ్యే ఎక్స్‌రే, అల్ట్రాసౌండ్, 2డీ ఈకో మిషన్లు ఇక్కడ చాలా కాలంగా పనిచేయడం లేదు.
- రక్త పరీక్షల కోసం ల్యాబ్ లేకపోవడంతో రక్త నమూనాలను నారాయణగూడలోని ఐబీఎం సెంటర్‌కు పంపిస్తే అక్కడినుంచి రిపోర్ట్ రావడానికి రెండు రోజులు వేచి చూడాల్సి వస్తోంది.
- కార్డియాలజిస్ట్, రేడియాలజిస్ట్, ఆర్థోపెడిక్, ఫిజియో థెరపిస్ట్, దయాలజీ స్పెషలిస్ట్ డాక్టర్లు అందుబాటులో లేరు. జనరల్ మెడిసిన్ డాక్టర్లు నలుగురు ఉండాల్సి ఉండగా, ప్రస్తుతం ఒక్కరే విధులు నిర్వహిస్తున్నారు. వైద్య సిబ్బంది కూడా సరిపోను లేరు.
- ఇలా పలు అసౌకర్యాల మధ్య వెల్‌నెస్ సెంటర్ నిర్వహణ కొనసాగుతోంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఆసుపత్రిలో సరిపడా సిబ్బంది, మందుల కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని ఉద్యోగులు, జర్నలిస్టులు కోరుతున్నారు.

అధికారుల దృష్టికి తీసుకెళ్తున్నాం

వెల్‌నెస్ సెంటర్‌లో ఎక్స్‌రే మిషన్ అందుబాటులో లేదు. అలాగే అల్ట్రాసౌండ్, 2డిఈకో మిషన్లు పనిచేయడం లేదు. ల్యాబ్ లేకపోవడంతో రక్త నమూనాలను నారాయణగూడలోని ఐబీఎం సెంటర్‌కు పంపించి అక్కడినుంచి రిపోర్ట్‌లను తెప్పించుకుంటున్నాం. షుగర్ పేషంట్లకు సంబంధించిన మందులు, ఇన్సులెన్‌ల కొరత ఉంది. మందుల కోసం ఎప్పటికప్పుడు ఇండెంట్ పెడుతున్నాం. సెంటర్‌లో మెడికల్ ఆఫీసర్లు నలుగురు ఉండాల్సి ఉండగా, ప్రస్తుతం ఒక్కరే ఓపీ చూస్తున్నారు. కార్డియాలజిస్ట్, రేడియాలజిస్ట్, ఆర్థోపెడిక్, ఫిజియో థెరపిస్ట్, దయాలజీ స్పెషలిస్ట్ డాక్టర్లు అందుబాటులో లేరు.

– డా.శాంతకుమార్, ఇన్‌చార్జి, ఈజేహెచ్‌ఎస్ సెంటర్, వనస్థలిపురం



చికిత్స కోసం సెంటర్‌కు వచ్చిన సీనియర్ సిటిజన్స్



సెంటర్‌లో మందుల కోసం వేచి ఉన్న రోగులు

మురుగు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపండి



శివాలయ కాలనీలో మురుగు సమస్యను ఎమ్మెల్యేకు వివరిస్తున్న రాజిరెడ్డి

చంపాపేట: కర్మన్‌ఘాట్ శివాలయ కాలనీలో రహదారులపై నిత్యం మురుగు నీరు ప్రవహిస్తోందని, సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని డివిజన్ బీఆర్‌ఎస్ నాయకులు ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డిని కోరారు. ఈ మేరకు గురువారం డివిజన్ బీఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షుడు ముడుపు రాజిరెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డిని కలిసి వినతి పత్రం సమర్పించారు. అనంతరం రాజిరెడ్డి మాట్లాడుతూ...కాలనీలో దశాబ్దాల క్రితం ఏర్పాటు చేసిన భూగర్భ డ్రైనేజీ పూడికతీత, విస్తరణకు నోచుకోకపోవడంతో మురుగు నీటి సమస్య తలెత్తుతోందని అన్నారు. కాలనీలోని శివాలయం ముందు రోడ్డు శిథిలావస్థకు చేరిందని, రోడ్డు గుంతల్లో డ్రైనేజీ నీరు చేరి దుర్వాసన వస్తోందన్నారు. దీంతో కాలనీవాసులు, ఆలయానికి వచ్చే భక్తులు ముక్కు మూసుకొని వెళ్లాల్సి వస్తోందన్నారు. కాలనీలోని రోడ్లకు మరమ్మతు చేపట్టడంతో పాటు డ్రైనేజీ సమస్య శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి హామీ ఇచ్చారన్నారు. ఎమ్మెల్యేని కలిసిన వారిలో నాయకులు చిరంజీవి, జగదీష్‌గౌడ్, ఉమామహేశ్వర్, రాజు, శివగౌడ్, వసంతకుమార్ తదితరులు ఉన్నారు.

ఎల్‌బీనగర్ ఏసీపీగా కృష్ణయ్య



బాధ్యతలు తీసుకుంటున్న కృష్ణయ్య

లింగోజిగూడ: ఎల్‌బీ నగర్ ఏసీపీగా కృష్ణయ్య గురువారం బాధ్యతలు తీసుకున్నారు. ఇంతకు ముందు తెలంగాణ సైబర్ సెక్యూరిటీ వింగ్‌లో పని చేసిన కృష్ణయ్యను పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఎల్‌బీనగర్‌కు బదిలీ చేశారు.ఇప్పటి దాకా ఇక్కడ ఏసీపీగా పని చేసిన జానకిరెడ్డిని డీజీపీ కార్యాలయంలో రిపోర్ట్ చేయాలని ఆదేశించారు.

పేదింటి అమ్మాయికి ఉప్పల ఫౌండేషన్ చేయూత



లింగోజిగూడ: ఉప్పల ఫౌండేషన్ ఆధ్వర్యంలో పేద కుటుంబాలను ఆదుకోవడానికి ముందుంటామని ఫౌండేషన్ కో చైర్మన్ ఉప్పల స్వప్న అన్నారు. రంగారెడ్డి జిల్లా మేడిపల్లికి చెందిన తలారి ఎట్టయ్య, యాదమ్మల కుమార్తె వివాహానికి గురువారం ఆమె ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళ సూత్రం, మెట్టెలు, చీర, గాజులు అందజేశారు. నాగోలులో ఉప్పల ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాస్ గుప్తా నివాసంలో ఈ కార్యక్రమం జరిగింది.

ఆయుర్వేద వైద్యాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలి



ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరాన్ని ప్రారంభించిన ఫణిశ్రీ కొంటే


కాచిగూడ: ప్రస్తుతం ఆరోగ్యంలో ఆయుర్వేద వైద్యం ప్రధాన పాత్ర పోషిస్తోందని జీవశ్రీ ఆయుర్వేద ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఫణిశ్రీ కొంటే అన్నారు. ప్రజలకు ఆయుర్వేదం పట్ల పూర్తిస్థాయిలో అవగాహన పెంచాల్సిన అవసరం ఉందని ఆమె పేర్కొన్నారు. జీవశ్రీ ఆయుర్వేద ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం బర్కత్‌పురలోని మంత్రాలయ శ్రీ రాఘవేంద్రస్వామి మఠంలో నిర్వహించిన ఉచిత ఆయుర్వే వైద్య శిబిరాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఆయుర్వేద వైద్యాన్ని సైతం మరో ఉద్యమంలా ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆమె పేర్కొన్నారు. ఆయుర్వేద వైద్యం ఎంతో గొప్పదని, ప్రపంచాన్ని శాసించే స్థాయికి ఎదుగుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. డాక్టర్ కల్పన, డాక్టర్ సునీత గ్రేస్, డాక్టర్ సత్యదీప వైద్య బృందం వైద్య పరీక్షలు చేసి మందులను పంపిణీ చేశారు. రాఘవేంద్ర స్వామి మఠం బర్కత్‌పుర మేనేజర్ రాఘవేంద్ర రావు, జీవశ్రీ బీడీఎం మల్లికార్జున్ తదితరులున్నారు.

రైతుబజార్లలో కూరగాయల ధరలు

దిల్‌సుఖ్‌నగర్: సరూర్‌నగర్/వనస్థలిపురం రైతుబజార్లలో కూరగాయల ధరలు (కిలో...రూపాయల్లో...) టమోటా లోకల్ 13, వంకాయ 18, బెండ 45, పచ్చిమిర్చి 45, కాకర 45, బీర 45, క్యాలీఫ్లవర్ 18, క్యాబేజీ 23, క్యారెట్ 20, దొండ 45, ఆలు 23, ఉల్లి 19, గోకర 45, దోస 19, సొర 09, పొట్ల 15, అరటి 10, చిక్కుడు 45, అర్వి 50, మునగ 55, చిలగడదుంప 60, బీట్‌రూట్ 19, కీర 23, ఫ్రెంచ్ బీన్స్ 40, కాప్సికమ్ 55. శుక్రవారం 9 గంటల వరకు మాత్రమే ఈధరలు అమలులో ఉంటాయి.

తప్పుడు ప్రచారం చేస్తే తిప్పికొడతాం

- 'జీటీఎన్జీఓస్' అధ్యక్షుడు సత్యనారాయణ గౌడ్



సమావేశంలో మాట్లాడుతున్న సత్యనారాయణ

కాచిగూడ: బీటీఎన్జీఓస్ గచ్చిబౌలి హౌసింగ్ సొసైటీపై తప్పుడు ప్రచారం చేస్తున్న కొంతమందితో అప్రమత్తంగా ఉండాలని సొసైటీ అధ్యక్షుడు డాక్టర్ ఎం.సత్యనారాయణ గౌడ్ సూచించారు. సొసైటీ కార్యాలయంలో గురువారం జరిగిన సమావేశంలో సత్యనారాయణ మాట్లాడారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో అప్పటి సొసైటీలో అవకతవకలకు పాల్పడిన కొందరిని కార్యవర్గం తొలగించిన విషయం గుర్తుచేశారు. అయితే, అప్పటి నుంచి కొంతమంది సొసైటీపై ఆరోపణలు గుప్పిస్తున్నారని దుయ్యబట్టారు. సొసైటీలో ఏమైనా మార్పులు అవసరమైతే సర్వసభ్య సమావేశంలో చర్చించి చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో జి.మల్లారెడ్డి, జి.రాజేశ్వర్ రావు, ఎ.శ్రీనివాస్, ఎస్.ప్రభాకర్ రెడ్డి, ఎం.శ్రీనివాస్ రావు, కేశియా నాయక్, పి.శ్రీధర్ రెడ్డి, టి.విష్ణువర్ధన్ రెడ్డి, రషీదాబేగం, జె.అరుణజ్యోతి, ఎస్.సంధ్యారాణి, ఇ.నరసింహరాజు, కె.దామోదర్, జి.ఎక్‌నాథ్ గౌడ్, రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు కొమురవెల్లి పాల్గొన్నారు.

పోగొట్టుకున్న ఫోన్లు అందజేత



సంతోష్‌నగర్: పలు ప్రాంతాల్లో ఫోన్లు పోగొట్టుకున్న బాధితులకు తిరిగి అందించామని ఐఎస్‌సదన్ ఇన్‌చార్జి ఇన్‌స్పెక్టర్ ఎస్.సైదయ్య తెలిపారు. స్టేషన్ పరిధిలోని పలు ప్రాంతాలకు చెందిన ప్రజలు ఆరు సెల్‌ఫోన్లను వివిధ సందర్భాల్లో పాగొట్టుకున్నారు. దీనిపై పోలీసులకు ఫిర్యాదు అందగా సీఈఐఆర్ పోర్టల్ ద్వారా మొబైల్ ఫోన్లను గుర్తించి రికవరీ చేశారు.

నాయీబ్రాహ్మణ సొసైటీ ఎన్నిక



నియామక పత్రాన్ని అందుకుంటున్న విఘ్నేశ్

పహాడీషరీఫ్: బాలాజీ నాయీబ్రాహ్మణ కో–ఆపరేటీవ్ సొసైటీ అధ్యక్షుడిగా మామిడిపల్లికి చెందిన కానుగుల విఘ్నేశ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మామిడిపల్లి బాలాజీ ఆలయ ఆవరణలో నూతన కమిటీని ఐదేళ్ల కాల పరిమితికి సంబంధించి గురువారం ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడిగా పెండ్యాల కృష్ణ, కార్యదర్శిగా మంగలి నర్సింహులు, మేనేజింగ్ కమిటీ సభ్యులుగా కె.సుదర్శన్, బి.మల్లేష, ఎం.శ్రీను, కె.భాస్కర్‌లు ఎన్నికయ్యారు. జల్‌పల్లి, మామిడిపల్లి, పహాడీషరీఫ్ మూడు గ్రామాలకు సంబంధించి ఈ సొసైటీ కొనసాగుతుందని అధ్యక్షుడు విఘ్నేశ్ తెలిపారు. కులస్తులకు అన్ని రకాల న్యాయం జరిగేలా కృషి చేస్తానన్నారు. తనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు సొసైటీ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు.

శాంతి భద్రతల పరిరక్షణకు పటిష్ట చర్యలు

- వనస్థలిపురం ఏసీపీ కాశిరెడ్డి



హస్తినాపురం: వనస్థలిపురం సబ్‌డివిజన్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటామని, మహిళల సంరక్షణ కోసం ప్రత్యేక చర్యలు చేపడతామని వనస్థలిపురం ఏసీపీ పి.కాశిరెడ్డి అన్నారు. వనస్థలిపురం ఏసీపీగా బాధ్యతలు చేపట్టిన తర్వాత కాశిరెడ్డి 'సాక్షి'తో మాట్లాడుతూ, వనస్థలిపురం, హయత్‌నగర్, అబ్దుల్లాపూర్‌మెట్, మీర్‌పేట పోలీస్‌స్టేషన్ల పరిధిలో డ్రగ్స్, గంజాయి వంటి మత్తు పదార్థాలపై గట్టి నిఘా పెట్టి సంపూర్ణ నివారణకు పకడ్బందీ చర్యలు తీసుకుంటామన్నారు. విజయవాడ జాతీయ రహదారిపై గంజాయి సరఫరా చేస్తున్నారనే అనుమానాలు ఉన్నాయని, శివార్లలో ఇలాంటి మత్తు పదార్థాలు విక్రయించకుండా ఉక్కుపాదం మోపుతామని ఏసీపీ హెచ్చరించారు. కాలనీలు, శివారు ప్రాంతాలలో యువకులు స్నేహితుల ప్రభావంతో గంజాయి, డ్రగ్స్ వంటి మత్తుపదార్థాలకు దగ్గరవుతూ, క్రమంగా బానిసలుగా మారుతున్నారన్నారు. యువత బలహీనతలను ఆసరాగా తీసుకుని, గంజాయి స్మగ్లర్లు ఉచితంగా సరుకు ఇస్తామని ఆ ఊబిలోకి లాగుతారన్నారు. అలాంటి వారిపట్ల యువత అప్రమత్తంగా ఉండి పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఏసీపీ కాశిరెడ్డి అన్నారు. ఎవరికి ఏ ఇబ్బందులు వచ్చినా వెంటనే 100 నంబర్‌కు డయల్ చేయాలని, పోలీసులు వెంటనే స్పందించి ఘటనా స్థలానికి నిమిషాల్లోపే వస్తారని ఏసీపీ కాశిరెడ్డి తెలిపారు.

ఘనంగా సేవాలాల్ మహరాజ్ జయంతి



సేవాలాల్ మహరాజ్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

మన్సూరాబాద్: బంజారాల ఆరాధ్యదైవం సంత్ సేవాలాల్ మహరాజ్ జయంతి వేడుకలు ఎల్‌బీనగర్‌లో గురువారం ఘనంగా నిర్వహించారు. ఎల్‌బీనగర్ రింగ్‌రోడ్డులో బంజారా నాయకులు ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఎల్‌బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి హాజరై సేవాలాల్ మహరాజ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ, సమాజ శ్రేయస్సు కోసం సేవాలాల్ మహరాజ్ చూపిన మార్గాన్ని అందరూ అనుసరించాలన్నారు. కార్యక్రమంలో నాయకులు రమావత్ రవి, రమావత్ రాములునాయక్, ఆంగోత్ శ్రీనివాస్,కేతావత్ గోపాల్, సభావత్ కృష్ణ, చౌహాన్, కేతావత్ జగన్, ఇస్లావత్ గోపినాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఆదర్శనగర్‌లో...

హస్తినాపురం: కార్పొరేటర్ సుజాతానాయక్ ఆధ్వర్యంలో హస్తినాపురంలోని ఆదర్శనగర్‌లో సంత్ సేవాలాల్ మహరాజ్ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో బంజారానాయకులు చందు భీమ్లాలాలు, రఘు, నాయకులు గోపిరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



సేవాలాల్ జయంతి వేడుకల్లో పాల్గొన్న కార్పొరేటర్ సుజాతా నాయక్

ఆదర్శప్రాయుడు సంత్ సేవాలాల్

సైదాబాద్: సంత్ సేవాలాల్ మహరాజ్ అందరికీ ఆదర్శప్రాయుడని సైదాబాద్ ఇన్‌స్పెక్టర్ రాఘవేందర్ అన్నారు. ఐఎస్‌సదన్ డివిజన్ సింగరేణి కాలనీ సేవాలాల్ బంజారా సంఘం ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన సేవాలాల్ మహరాజ్ జయంతి వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. సేవాలాల్ చిత్రపటం వద్ద నిర్వహించిన ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. గిరిజన మహిళలు సాంప్రదాయబద్ధంగా గీతాలు ఆలపించి, బంజారా నృత్యం చేసి అలరించారు. సంఘం అధ్యక్షుడు ఎస్.సేవ్యానాయక్, ఎస్ఐ మోజీరాం, సంఘం ప్రతినిధులు ఈ.మాత్రునాయక్, నర్సింహ నాయక్, లక్ష్మణ్ నాయక్, శ్రీను నాయక్, రామ నాయక్ పాల్గొన్నారు.



వేడుకల్లో పాల్గొన్న ఇన్‌స్పెక్టర్ రాఘవేందర్

మీర్‌పేట్ వార్షిక బడ్జెట్‌కు ఆమోదం

- అంచనా వ్యయం రూ.56.67 కోట్లు
- మేయర్ దుర్గా దీప్‌లాల్



మాట్లాడుతున్న మేయర్ దుర్గా దీప్‌లాల్

బడంగ్‌పేట్: మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో గురువారం వార్షిక బడ్జెట్ సమావేశాన్ని నిర్వహించారు. మేయర్ దుర్గా దీప్‌లాల్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో 2024–25 ఆర్థిక సంవత్సరానికి గాను రూ.56.67 కోట్ల అంచనా బడ్జెట్ ప్రవేశ పెట్టగా పాలక మండలి సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ.. అంచనా వ్యయం నిధులతో మీర్‌పేట్ కార్పొరేషన్ పరిధిలోని అన్ని డివిజన్‌లలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తామని వెల్లడించారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ తీగల విక్రంరెడ్డి, కమిషనర్ బి.చంద్రశేఖర్, ఫ్లోర్ లీడర్లు, అధికారులు, కార్పొరేటర్లు, కోఆప్షన్ సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

CAUTION NOTICE

To;

1] **M/s. SUN SHINE PROPERTIES INFRA DEVELOPERS.** Office at H.No. 3-11-495, 5th floor, Shivam Towers, Opposite to Reliance Petrol Bunk, Shivaganga colony, L.B. Nagar, Hyderabad. Telangana - 500 035.

2] **Mr. CHIKKAM PARDHASARADHI** S/o Surya Bhaskara Rao, R/o 5-595 Abbireddy Ramadasu colony, Kamana Garuvu, Amalapuram (Rural), East Godavari, Andhra Pradesh - 533 201.

Sir,

Under the instruction & authorization of my client **M/s. V SQUARE INFRA,** a registered Partnership firm (1653/2019) having its office at # 83/2RT, Municipal No. 7- 621/71, S.R.Nagar, Hyderabad - 500 038 represented by its Managing Partner DAVALA VINODA KUMARI D/o Davala Gangaiah, R/o H.No. 10-112/1/1J, Vinayakanagar, Balanagar, Tirumalagiri, Medchal-Malkajgiri District - 500 072 of Telangana state I address this notice to you.

Take notice of facts that on 25-07-2023 you entered into an agreement of sale with my client agreeing to purchase the open plot No. 2 to 25 and 29 to 32 admeasuring 5822 square yards in Sy. No. 34/P of Kongaguda Village, Farooqnagar Mandal, Rangareddy District for a total sale consideration of Rs. 3,05,65,500/- and paid Rs. 1,40,00,000/- towards earnest amount (through payments as clearly mentioned in the prior notices dt. 20-11-2023 & 08-01-2024). Further promised to pay the balance sale consideration of the said agreement within sixty-five days therefrom; agreeing that the time is strict essence of the contract. But for the reasons best known to you, you are failed in payment of balance sale consideration within the stipulated period of the agreement of sale. Therefore, as per the clause of the above "time is essence of contract" the agreement of sale Dt. 25.7.2023 is automatically stands cancelled and the earnest money paid by you is forfeited by my client.

But even after all these above facts, on 20-11-2023 my client on humanitarian grounds have addressed a registered legal notice to you through me provided an opportunity to you to make payment of balance sale consideration within a week from receipt of the said notice. You are in receipt of said notice under acknowledgement on 22/11/2023 & 29/11/2023. But you have neither preferred any reply nor paid the balance sale consideration to register the property. Therefore, with intention to avoid future legal complications from your end basing on above said agreement of sale, my client again issued a notice to you on 08-01-2023 informing you that the agreement of sale has been cancelled and advising you to take back the amount paid by you after making all the deductions as agreed in the contract. You are in receipt of the said notice on 17/01/2023 & 12/01/2023, but even till today you did not come forward to receive the amount. Hence my client decided to publish this notice for your response in this regard informing you to receive back the amount paid by you after making deductions as agreed within one week from this notice; in failure of the same my client is not liable to pay back any amount to you.

Therefore, you are hereby called upon and intimated through publication of this notice that, your agreement of sale Dt. 25-07-2023 herewith is cancelled and you have no sort of right, title, interest, claim, whatsoever over the above property of my client basing upon the above said agreement of sale and you are at liberty to receive back the balance amount within one week from the date of this notice. In failure of the same my client shall not be liable to pay back any amount to you. Hence the Notice.

[M/s. PRASAD & ASSOCIATES]
B. TRIMURTHI PRASAD
KATAKAM SAI DIVYA
Advocates, Hyderabad. Ph: 8185000192

సాక్షి

మీరు వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు, శ్రద్ధాంజలి, వర్ధంతి, జయంతి, వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు, నోటీసులు, బహిరంగ ప్రకటనలు మొదలగు అన్ని రకాల ప్రకటనలు సాక్షి దినపత్రిక కొరకు సంప్రదించండి.

9666021515 | 9912220363
9505507616 | 9912220365